క్లుప్తంగా

అంటరానితనంపై పోరాటం

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లులో బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 26వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు జెండా ఎగరవేశారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు వెంకటేష్, చెన్నయ్య మాట్లాడుతూ కేవీపీఎస్ ఆత్మగౌరవం సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మనివర్ధన్, చిరంజీవి, మాసన్న, మిద్దె కురుమూర్తి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

'ఖిల్లా'వాసికి డాక్టరేట్



ఖిల్లాఘనపురం: మండలంలోని కమాలోద్దీన్‌పూర్‌కు చెందిన యమ్మ శివ ముదిరాజ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు విభాగంలో ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వర్‌రావు పర్యవేక్షణలో 'దక్షిణాంధ్ర యుగంలోని సాంత్వన కావ్యాలు– భాషా సాహిత్యాల అనుశీలన' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సెంట్రల్ యూనివర్సిటీ 24వ కాన్వొకేషన్ గచ్చిబౌలిలోని ఓ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, చీఫ్ డైరెక్టర్ ఆఫ్ ది యూనివర్సిటీ బసుత్కర్ జగదీశ్వర్‌రావు, వైస్ చాన్స్‌లర్ చేతుల మీదుగా శివ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

ఎల్వోసీ అందజేత

గోపాల్‌పేట: మండలంలోని తాడిపర్తికి చెందిన నాగపురి శేఖర్ కుమార్తె లాస్య ఎనిమిదేళ్ల వయస్సు వచ్చినా.. ఎత్తు పెరగడం లేదు. విషయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ విషయాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో గ్రోత్ హార్మోన్ ఇంజక్షన్ కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరయిన రూ.75వేల ఎల్వోసీని బాధితురాలి తండ్రికి చిన్నారెడ్డి అందజేశారు.

ఎంగిలిపూల బతుకమ్మ సంబురం

అమరచింత: పట్టణంలోని రాంనగర్‌లో బుధవారం మహిళలు బతుకమ్మ సంబురాల్లో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మను తయారు చేసి ఆడిపాడారు. తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం కోలాటం, బొడ్డెమ్మలను ఆడి బతుకమ్మను పట్టణంలోని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. సుమశ్రీ, మాధవి, లక్ష్మీదేవి, సుధ, కవిత, దుర్గాబాయి పాల్గొన్నారు.

నేటి నుంచి శరన్నవరాత్రి వేడుకలు

అమరచింత: మండల కేంద్రంలోని కాళీకాలయంలో గురువారం నుంచి దేవీ శరన్నవ రాత్రి వేడుకలు ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త కొట్టం నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు సమీపంలోని కృష్ణానదికి వెళ్లి జల్ది బిందెలతో పవిత్ర జలాలను తీసుకొచ్చి అమ్మవారిని అభిషేకించారు. గురువారం ఉదయం 7:30 నిమిషాలకు కలశ స్థాపన, అఖండ దీపారాధన, అంకురార్పణ, దేవీ పూజలను శివశక్తి స్వామి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణను మున్సిపల్ చైర్‌పర్సన్ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేర్వరాజు, తాటికొండ రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గోపాల్‌పేట: బైకు నడుపుతున్న ఓ యువకుడికి పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. బుధవారం ఆన్‌లైన్ వెబ్‌సైట్ల పార్శిల్స్ డెలివరీ చేసే యువకుడు మండల కేంద్రంలోని బస్టాండు నుంచి వనపర్తి వైపు ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపుతున్నాడు. ఈ క్రమంలో ద్విచక్రవాహనం వేగంగా వెళుతూ అదుపు తప్పి పోలీస్‌స్టేషన్ కాంపౌండ్ గోడ మీదకు దూసుకెళ్లింది. కాంపౌండ్ పక్కనే చెట్లు, గుంత, ఫెన్సింగ్ ఉండటంతో ఫెన్సింగ్ వరకు వెళ్లి ఆగింది. లేదంటే గోడకు ఢీకొని యువకుడి ప్రాణాలకే ప్రమాదం సంభవించేంది. పోలీస్ స్టేషన్ ఎదుట ప్రమాదకర మలుపు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి పోలీస్‌స్టేషన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించాలని కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తికి నిప్పు

మదనాపురం: మండలంలోని నర్సింగాపురం గ్రామంలో వ్యక్తికి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గాయాలపాలయిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్న బాలయ్యగౌడ్ టీ చేసుకోవడానికి గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా.. ప్రమాదవశాత్తు శరీరభాగాలకు నిప్పంటుకుంది. దీంతో అతడు కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి మంటలు ఆర్పారు. బాధితుడిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



సంకిరెడ్డిపల్లిలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయవాది మామిళ్లపల్లి సుదర్శన్‌రెడ్డి, గ్రామ పెద్దలు



గోపాల్‌పేటలో..



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



ఖిల్లాఘనపురంలో..

అహింసే ఆయుధం.. సత్యమే శ్వాస

సాక్షి, నెట్‌వర్క్: మహాత్ముడిని జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, వామపక్షాల, ప్రజాసంఘాలు, ఆర్యవైశ్య నాయకులు, అధికారులు ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన మార్గంలో యువత పయనించి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీ నేర్పిన సత్యం, అహింస పద్ధతులను అందరూ పాటించాలన్నారు.

➪ ఆత్మకూర్‌లోని గాంధీచౌక్‌లో గాంధీజీ విగ్రహానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ సుజాత, సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్, విండో అధ్యక్షులు గాడి క్రిష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➪ కొత్తకోట మండలంలోని సంకిరెడ్డిపల్లిలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జనుంపల్లి సుదర్శన్‌శెట్టి ఆయన తల్లిదండ్రులు కీ.శే. పెద్దబుచ్చయ్య, అండాలమ్మ జ్ఞాపకార్థం గ్రామంలో మహాత్ముడి విగ్రహం, ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహాలను ఏర్పాటు చేయగా.. హైకోర్టు న్యాయవాది మామిళ్లపల్లి సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శివరాజు, చంద్రకళ, పెద్దలు రాఘవరెడ్డి, సురేందర్‌రెడ్డి, అగ్నివేష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, విష్ణుమూర్తి, ఆంజనేయులు, సంపత్‌రెడ్డి, మొగిలి, సుధాకర్‌గౌడ్



అమరచింతలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్ గోపి

తదితరులు ఉన్నారు.

➪ కొత్తకోట తహసీల్దార్ కార్యాలయంలో మహాత్ముడి చిత్రపటానికి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుఖేశిని, వామన్‌గౌడ్, గుంత మౌనిక, పి.కృష్ణారెడ్డి, బోయేజ్, గాడీల ప్రశాంత్, కౌన్సిలర్ రాములుయాదవ్ తదితరులు ఉన్నారు.

➪ పెద్దమందడి మండలంలో మహాత్మా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, పెద్ద శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, అశోక్, భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

➪ ఖిల్లాఘనపురం మండల కేంద్రంతో పాటుగా గ్రామాల్లో బుధవారం మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్, కృష్ణయ్యయాదవ్, క్యామ రాజు, ఆగారం ప్రకాష్, నరేందర్‌గౌడు, బాల్‌రెడ్డి, నాగేశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, దేవన్న యాదవ్ పాల్గొన్నారు.

➪ వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

➪ వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లోని కార్యాలయాల వద్ద అధికారులు, నాయకులు గాంధీజీ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.

➪ పాన్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీటీ అశోక్‌నాయుడు, కొత్తపేటలోని గాంధీజీ విగ్రహానికి గ్రామ ప్రత్యేకాధికారి, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, తిరుమల్‌యాదవ్, కిరణ్‌సాగర్ పాల్గొన్నారు.

➪ అమరచింత పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆసంఘం అధ్యక్ష, కార్యదర్శులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, కమిషనర్ నురుల్‌నదీం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోదీ మనోహర్ రాజు, రామ్మోహన్‌శెట్టి, నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.

➪ మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొల్లు, దంతనూరు, గోపన్‌పేట, నర్సింగాపురం, కొన్నూరు తదితర గ్రామాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

➪ గోపాల్‌పేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, రేవల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాము గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

గాంధీ ఆశయాలు సాధిద్దాం



వనపర్తిలో నినాదాలు చేస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ఆచరించి చూపిన మార్గం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు పార్టీ నాయకులతో కలిసి స్థానిక గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమలో డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, బి.కృష్ణ, కదిరె రాములు తదితరులు పాల్గొన్నారు.



సూగూరులో..



వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది



పెద్దమందడిలో..



దుప్పల్లిలో..



శ్రీరంగాపురంలో..



వెల్టూర్‌లో..



కొత్తకోటలో..



ఆత్మకూర్‌లోని సీఐ కార్యాలయంలో..

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం

ఆత్మకూర్: సైబర్ నేరగాళ్లతో యువత, విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్ సూచించారు. బుధవారం స్థానిక వాల్మీకి చౌరస్తాలో సైబర్ నేరాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు రోషయ్య, బీచుపల్లి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ సాధ్యమని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు బిగించాలని సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్ అన్నారు. బుధవారం బాలకిష్టాపూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు రూ.50వేలు నగదును అందజేశారు.



సీఐ శివకుమార్, ఎస్‌ఐకి నగదు అందజేస్తున్న బాలకిష్టాపూర్ గ్రామస్తులు

'హైడ్రా తరహా చర్యలు చేపట్టండి'

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా తరహా చర్యలు పట్టణంలో చేపట్టాలని, లేఅవుట్లలోని పదిశాతం ప్లాట్లు, చెరువు భూములను రక్షించాలని కాంగ్రెస్ నాయకులు బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ నాగరాజుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మణివర్ధన్‌రెడ్డి, గంగాధర్, షంషీర్, రఫీఖ్, నాగేశ్వర్, వంశీ, శ్రీకాంత్, రమేష్‌యాదవ్, గణేష్‌ముదిరాజ్, అంబేడ్కర్, అంజి, రామకృష్ణ, పరమేష్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

'స్వచ్ఛత'కు కార్మికులే కథానాయకులు



వనపర్తిలో కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

వనపర్తి టౌన్: పట్టణ పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులే కథానాయకులని మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కమిషనర్ పూర్ణచందర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా ముగింపులో భాగంగా మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య మహిళా, వాటర్ సప్లై కార్మికులకు బుధవారం పుర కార్యాలయంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

పాన్‌గల్: మండలంలోని కొత్తపేట, తెల్లరాళ్లపల్లితండా జీపీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులను బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి కుర్మన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

పనుల గుర్తింపుపై గ్రామసభ

పాన్‌గల్: మండలంలోని వివిధ గ్రామాల్లో 2025–26 సంవత్సరానికి అవసరమైన పనుల గుర్తింపు కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నామని ఏపీఓ కుర్మయ్య అన్నారు. బుధవారం మండలంలోని అన్నారంతండాలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 28 పంచాయతీల్లో ఈనెల 2వ తేదీ నుంచి వచ్చే నెల 30వ తేదీ వరకు పనుల గుర్తింపు కోసం గ్రామసభలు నిర్వహిస్తామన్నారు

సీపీఐ ఆధ్వర్యంలో నిరసన



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, కుర్మయ్య, శివకుమార్, పెంటయ్య, మాలకుర్మయ్య, చెన్నమ్మ, కుర్వహన్మంతు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించనున్న దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలకు హాజరు కావాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డిని కొత్తకోట ఆర్యవైశ్య సంఘం నాయకులు హైదరాబాద్‌లోని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అదేవిధంగా కలెక్టర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్ నగేష్‌లకు సైతం ఆహ్వాన పత్రిక అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో విశ్వనాథం వెంకటరమణ, గుంత సురేష్, కొండ శ్రీనివాసులు, అర్థం శ్రీనివాసులు, బచ్చు రమణ, కండె నరేష్, విశ్వనాథం చందు, పల్లె శ్రీధర్, గుబ్బ శశాంక్ తదితరులు ఉన్నారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు, మహిళలు పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. బుధవారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు సూర్యవంశ రాము మాట్లాడుతూ గ్రామంలో వీధి లైట్లు వెలుగకపోవడంతో కాలనీలు చీకటిగా మారాయని, తాగునీటి సమస్య, నూతనంగా నిర్మించిన ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని, కుక్కల బెడద వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీంతో పాటు తెల్లరాళ్లపల్లితండాలో నిర్వహించిన గ్రామసభలో తండాలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తైనా బిల్లులు రాలేదని, వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మాణం చేశారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలో తిష్ట వేసిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీన్ కుమార్ బుధవారం పంచాయతీ కార్యదర్శికి బాల్‌రాజుకు వినతిపత్రం అందించారు. గ్రామంలోని ఈదమ్మగడ్డ కాలనీలో వీధి లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, నరేష్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.



బుసిరెడ్డిపల్లిలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

'దుండగులపై చర్యలు తీసుకోవాలి'

వనపర్తి రూరల్: మండలంలోని చందాపూర్ గ్రామంలోని రైతువేదిక వద్ద నాగలి పట్టిన రైతు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అన్నదాత విగ్రహం చేతులు విరగొట్టి అవమానించిన దుండగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణిక్యం, సింగిల్‌విండో అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, రైతుసమితి అధ్యక్షుడు నరసింహ, మహేశ్వర్‌రెడ్డి, జోహెబ్‌హుసేన్, చిట్యాల రాము, మండ్ల కురుమూర్తి, సాల మల్లయ్య, శ్యామ్‌యాదవ్, నాగరాజు, ఎల్లస్వామి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దుండగుల చేతిలో ధ్వంసమైన నాగలి పట్టిన రైతు విగ్రహం

ఆలయాల్లో అమావాస్య పూజలు

అమరచింత: అమవాస్యను పురస్కరించుకుని బుధవారం మండలంలోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేశారు. మండలంలోని నాగల్‌కడ్మూర్‌లోని దేవేంద్రయ్యచారి మఠంతో పాటు పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, శివచౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వీరభద్రస్వామికి..

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్న గుట్టపై వెలిసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఉదయం నుంచి గుట్టపై ఉన్న ఆలయంలో స్వామి వారికి అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్ట కింది భాగాన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన 60 మంది మహిళా వృద్ధులకు చీరలు అందజేశారు.